
అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :474 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం 18 డిసెంబర్ 2025



## సాంకేతికంగా వారు
# ఇంకా బీఆర్ఎస్ సభ్యులే

గత ఎన్నికల తర్వాత పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పు ఇచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను ఆయన బుధవారం తోసిపుచ్చారు. ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డిలపై అనర్హత వేటు వేయడానికి తగిన ఆధారాలు లేవని స్పీకర్ తన తీర్పులో స్పష్టం చేశారు. వారు పార్టీ మారినట్లు నిర్దిష్ట ఆధారాలను పిటిషనర్లు సమర్పించలేకపోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు సాంకేతికంగా ఇంకా బీఆర్ఎస్ సభ్యులుగానే కొనసాగుతున్నారని స్పీకర్ నిర్ధారించారు. ఈ తీర్పు బీఆర్ఎస్ వర్గాలకు ఊహించని షాక్‌గా మారింది.

కాగా, ఇదే వ్యవహారంలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ ఇంకా పూర్తి కాలేదని, అది కొనసాగుతోందని స్పీకర్ కార్యాలయం తెలిపింది. దానం, కడియం స్పీకర్ నోటీసులపై వివరణ ఇచ్చేందుకు సమయం కోరినట్టు తెలుస్తోంది. వారు సమాధానం ఇచ్చాక త్వరలోనే వాటిపై కూడా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.



**ఎమ్మెల్యేల ఫిరాయింపుపై బీఆర్ఎస్ పిటిషన్లు విచారణ చేపట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పిటిషన్ల కొట్టివేత**

**పార్టీ మారినట్టు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్ ప్రసాద్**

**దానం, కడియం పిటిషన్లపై కొనసాగుతున్న విచారణ**

---

## గ్రామ పంచాయతీ ఎన్నికలు...
# మూడో దశలోనూ సత్తా చాటిన కాంగ్రెస్

-మూడో దశలో 4,158 స్థానాల్లో ఎన్నికలు

-2,230కి పైగా గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ విజయం

-వెయ్యికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు



తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో ఎన్నికలు జరగగా, అన్నింటా అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మూడో దశలో 4,158 స్థానాల్లో ఎన్నికలు జరగగా, 2,230కి పైగా పంచాయతీల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. కౌంటింగ్ చివరి దశకు చేరుకోగా, 1150 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచింది.

మూడు దశల్లో కలిపి 12,726 పంచాయతీలకు ఎన్నికలు జరగగా, కొన్ని మినహా అన్ని స్థానాల్లో ఫలితాలు వచ్చాయి. వీటిలో 6,800కు పైగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు, 3,500కు పైగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. బీజేపీ సుమారు 700 స్థానాలు దక్కించుకుని తన ఉనికిని చాటుకుంది.మూడో దశలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూలు, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది.

---

## స్పీకర్ నిర్ణయం
# అప్రజాస్వామికం



-ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల కొట్టివేత

-అసెంబ్లీలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసిందన్న కేటీఆర్

-ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని విమర్శ

-స్పీకర్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న బీఆర్ఎస్

ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైన, దేశ అత్యున్నత న్యాయస్థానాలపైన ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కేటీఆర్ అన్నారు. కేవలం రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఫొటోలకు ఫోజులిస్తే సరిపోదని ఎద్దేవా చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని గౌరవించడంలో విఫలమైన అసమర్థ నేతగా రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారామని చెబుతున్న ఎమ్మెల్యేలను కాపాడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.కేవలం ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ పార్టీ, ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, త్వరలో పంచాయతీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ భయపడుతోందని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ జాప్యం వెనుక ఉన్న భయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే స్పీకర్ ఫిరాయింపుల పిటిషన్లకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తిని విస్మరించి, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఒత్తిడికి స్పీకర్ తలొగ్గడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడుకోవచ్చని, కానీ వారి నియోజకవర్గాల్లోని ప్రజలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో వారిపై అనర్హత వేటు వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.

---

# కేంద్ర నిధులపై చంద్రబాబు సీరియస్..

కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) కింద రాష్ట్రానికి కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో, వివిధ శాఖల వద్ద ఇంకా రూ.6,252 కోట్లు ఖర్చు చేయకుండా మిగిలిపోవడంపై అధికారులను ఆయన నిలదీశారు. ఈ నిధులన్నింటినీ రాబోయే జనవరి 15వ తేదీలోగా నూటికి నూరు శాతం ఖర్చు చేయాలని గట్టిగా ఆదేశించారు.

"ఒకవైపు నిధులు లేక ఇబ్బందులు పడుతుంటే, కేంద్ర పథకాల్లో అందుబాటులో ఉన్న నిధులను కూడా ఖర్చు చేయకపోవడమేంటి?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మొత్తం రూ.24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ఇంత పెద్ద మొత్తంలో నిధులు మిగిలిపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) – అర్బన్ పథకం కింద కేవలం 38 శాతం నిధులు మాత్రమే ఖర్చు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు.

ఈ నిధుల వినియోగాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని మంత్రి కొలుసు పార్థసారథిని ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా నిధుల ఖర్చును వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు గాను ఇప్పటికే రూ.1259 కోట్లు ఖర్చు చేశామని, మిగిలిన నిధులను కూడా త్వరగా పూర్తి చేస్తామని సీఎంకు వివరించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రాష్ట్రానికి అదనంగా రూ.1200 కోట్లు కోరినట్లు తెలిపారు.కేంద్రం నుంచి అదనంగా నిధులు రాబట్టుకోవడంపై చంద్రబాబు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా నిధులు సాధించవచ్చు. ఈ ఏడాది కేంద్ర పథకాల ద్వారా రూ.30 వేల కోట్ల ఖర్చును లక్ష్యంగా పెట్టుకుందాం. ప్రస్తుతం ఉన్నవి ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకోవచ్చు" అని తెలిపారు. కేంద్ర బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ మొదలవుతున్నందున, సంబంధిత కేంద్ర మంత్రులతో టచ్‌లో ఉండాలని, ఏపీకి అదనపు ప్రయోజనాలు చేకూరేలా చూడాలని సూచించారు.ఇదే సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా 63 వేల ప్రభుత్వ ఖాతాలు నిర్వీర్యంగా (ఇన్ యాక్టివ్) ఉన్నాయని, వాటిలో సుమారు రూ.155 కోట్ల నిధులు ఉండిపోయాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ఆ నిధులను వెంటనే విత్‌డ్రా చేయించి, కనీసం వడ్డీ అయినా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని శాఖల ఆడిట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు

**జనవరి 15 డెడ్‌లైన్!**

-కేంద్ర నిధుల వినియోగంపై సీఎం చంద్రబాబు సమీక్ష

-నిధులు మిగిలిపోతుండడంపై ఆగ్రహం

-మిగిలిన నిధులను జనవరి 15లోగా ఖర్చు చేయాలని ఆదేశం

-పీఎంఏవై-అర్బన్ పథకంలో తక్కువ ఖర్చుపై తీవ్ర అసంతృప్తి

-ఈ ఏడాది రూ.30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యం

-నిర్వీర్యంగా ఉన్న ప్రభుత్వ ఖాతాల్లోని నిధులపై సీఎం ఆరా



# నిజామాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ...

## -పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 23.35 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 54.69 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 165 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 19 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 146 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1620 వార్డు స్థానాలకు గాను 490 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1130 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1490 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి, అంకాపూర్, ముప్కాల్, బాల్కొండ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

## గతంలో చేసిన అభివృద్ధి మళ్ళీ గెలిపించింది!

### -సల్కం తిరుమల్..



అక్షరవిజేత మామడ: మండలం లోని అనంతపేట్ గ్రామం లో తొలివిడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బరిలో నిలిచిన నలుగురు ప్రత్యర్థుల్లో సమీప ప్రత్యర్థి పై స్వల్ప ఆధిక్యం తో విజయం సాధించారు సల్కం తిరుమల్. 2019 ఎన్నికల్లో భార్య సుమలత సర్పంచ్ గా ఐదేళ్లు కొనసాగారు. తాము గతంలో పదవిలో ఉండగా చేసిన చేసిన అభివృద్ధి పనుల వలన తిరిగి 2025 లో జరిగిన తొలివిడత ఎన్నికల్లో విజయంవరించిందన్నారు. మళ్ళీ సర్పంచ్ తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషిచేస్తానని అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమీషనర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మూడవ విడత ఎన్నికలలో భాగంగా నందిపేట్ , బాల్కొండ, మోర్తాడ్, ఆర్మూర్ ( గోవింద్ పేట్ ) మండలం కేంద్రంలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్ర%శీ%లను సందర్శించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు , భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్బంగా సీపీ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , సిబ్బంది అధికారులు అప్రాతంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సధ్వినియోగం పర్చుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా అదనపు డి. సి. పి (ఎ. ఆర్) రామచంద్రరావు, ఆర్మూర్ ఏసిపి జె. వెంకటేశ్వర్ రెడ్డి , సీఐ శ్రీధర్ రెడ్డి, విజయ్ బాబు , ఎస్. ఐ లు రాము , వెంకట్రావు , వినయ్, శైలేందర్ , ఐ. కె. రెడ్డి ఆర్వో అధికారులు చంద్రమోహన్ , పండరి , సంతోష్, సంబంధిత అధికారులున్నారు.



## స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న రాహునుతుల శశిధర్, నిట్టు శ్రీశైలం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-తెలంగాణ మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో తాడూరి నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రాహునుతుల శశిధర్, బిజెపి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం కుటుంబ సమేతంగా, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వార్డు సభ్యులు నిట్టు కృష్ణ దంపతులు, మా ఆత్మీయ బంధువులు బంగినిమట్టం వినయ్ కుమార్ అప్ప దంపతులు.

## ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్ డీలర్లను లీడర్లను చేసింది!

### -జిల్లా అధ్యక్షుడు పతికె రాజేందర్...



.అక్షరవిజేత మామడ:ఇటీవల జరిగిన రెండో విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలోని చౌకధరల దుకాణం రేషన్ డీలర్ గుర్రం రాము, సారంగాపూర్ మండలం లోని ఆలూరు గ్రామం లోని రేషన్ డీలర్ ఈర్ల లక్ష్మి సర్పంచ్ లు గా ఎన్నికయ్యారు.రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు పతికే రాజేందర్ బుధవారం రోజున కార్యవర్గ సభ్యులతో కలిసి వెళ్లి ఈర్ల లక్ష్మీ చిన్నయ్య దంపతులను,గుర్రం రాము లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పతికె రాజేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించిన సేవల ద్వారా ప్రజలకు మరింత దగ్గరయ్యి రాజకీయాల్లోకి రావడం జరిగి వారు నాయకులుగా ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కలిగిందనీ ఇందుకు గాను ప్రజాపంపిణీ వ్యవస్థ ఒకచక్కని ప్లాటుఫారం తీరు ఉపయోగపడిందని వివరించారు. సర్పంచ్ లు గా ఎన్నికయ్యిన తమ డీలర్ మిత్రులు నిరంతరం ప్రజాసేవలో ఉండి గ్రామాలను అభివృద్ధి చేస్తూ మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ఆయా గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన డీలర్లందరికీ జిల్లా కార్యవర్గం తరపున జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా,డీలర్లు ధ్యావరశెట్టి దశరథ్, గంద్రత్ ప్రవీణ్, పోల శ్రీనివాస్ తదితరున్నారు.



## ఎలిమినేడులో కుటుంబ సభ్యులతో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. (సర్పంచ్, వార్డు మెంబర్) ఎన్నికల సందర్భంగా తమ స్వగ్రామమైన ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుటుంబసభ్యులతో కలిసి "ఓటు" హక్కును రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) వినియోగించుకున్నరు.

## నిజామాబాద్ లో ప్రశాంతంగా ప్రారంభమైన తుది విడత పోలింగ్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో మూడవ (తుది) విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. చలి ప్రభావాన్ని లెక్క చేయకుండా ఓటర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. ఉదయం 9.00 గంటల సమయానికే 23.35 శాతం సగటు పోలింగ్ నమోదు అయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు

## సర్వాపూర్ లో విద్యుత్ వినియోగదరుల పారష్కర వేదిక నిర్వహణ



అక్షరవిజేత,గాంధారిగాంధారి మండలంలోని సర్వపూర్ గ్రామంలోసెక్షన్ పరిధిలో లో 19-12-2025 రోజున సర్వపూర్ 33/11 నెజ విధ్యుత్ ఉపకేంద్రంలో విధ్యుత్ వినియోగదరుల పరిష్కార వేదిక ఉదయం 10:30 గంటలనుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఉంటుందని గాంధారి, సర్వపూర్, లింగంపేట్, శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్ పరిధిలో గల విధ్యుత్ వినియోగదారులు పాల్గొని సమస్యలు ఉంటే పారిష్కరించు కోగలరని ఎల్లారెడ్డి డి ఇ వై. విజయసారధి, ఏ డీఈ చికోటి మల్లేష్ సంయుక్త ప్రకటనలో తెలిపారు

## పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి.. -రూబీ పంకజం



అక్షర విజేత ఎర్రుపాలెం: పరీక్షలు అంటే భయం లేకుండా ఒక ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళన తొలగించవచ్చని జి సి డి ఓ రూబీ పంకజం కేజీబీవీ విద్యార్థినులతో ముచ్చటించారు. స్థానిక మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిసిడిఓ రూబీ పంకజం బుధవారం సందర్శించి వంటశాలను, రిజిస్టర్లను,తనిఖీలు చేసి వంట నాణ్యత పరిమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ ఓ సరితకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ సక్రమంగా అందుతుందా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకుని నాణ్యమైన ఆహారాన్ని అందించి ఆరోగ్యం పెంపొందే విధంగా కృషి చేయాలని ఆమెకు సూచించారు. అనంతరం పరిసరాలను పరిశీలించి పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని వారికి హిత బోధ చేశారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పై అధికారులు తెలిపి వాటికి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓ సరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు అసెంబ్లి వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి వాక్యాలను ఖండించిన బిజెపి నాయకులు మరియు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్

అక్షర విజేత ఎమ్మిగనూరు
మండలకేంద్రంయైన నందవరంలోని బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ నిన్నటిరోజు అదోని జిల్లా సాదన కమిటి చేస్తున్న రిలేనిరాహారదీక్షకు మద్దతు ఇవ్వడానికి వచ్చిన ఎమ్మిగనూరు అసెంబ్లి వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి బిజెపి పార్టీ మరియు కూటమి ప్రభుత్వం గురించి ఇష్టానుసారంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు.
అదోని జిల్లా ఏర్పాటుకోసం గతంలో అసెంబ్లీలో గళం విప్పినది ప్రస్తుతం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న జేఏసీ కి పూర్తి మద్దతు తెలిపింది స్థానిక బిజెపి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అలాగే మా నాయకుడైనటువంటి బిజెపి జిల్లా అద్యక్షులు రామకృష్ణ, ఎమ్మిగనూరులో రిలేనిరాహారదీక్షచేస్తున్న అదోని జిల్లా సాధనకమిటీకి కూడా పూర్తిగా మద్దతు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ ఎమ్మిగనూరు అసెంబ్లీ బిజెపి పార్టి నాయకులు.
ఈ విషయం తెలియకుండా రాజారెడ్డి. తొందరపడి బిజెపి పార్టి గురించి మాట్లాడటం అలాగే కూటమి ప్రభుత్వం అదోని జిల్లా ఏర్పాటుకోసం పోరాడుచున్న వారిని తప్పదోవ పట్టిస్తున్నారని మాట్లాడటం హస్యాస్పదం. అయ్యా రాజీవ్ రెడ్డి మా బిజెపి పార్టి గురించి మీ అధినాయకులు అయినంటువంటి వైసిపి పార్టీ వ్యవస్థాపకులు జగన్మోహన్ రెడ్డి. కూడా పల్లెత్తు మాట మాట్లాడరు. మీరు కొత్తగా రాజకీయంలో వచ్చారు కాబట్టి మీకు బిజెపి పార్టి గురించి సరైన అవగాహన లేదు కాబట్టే మీరు అనవసరమైన నిందలు వేస్తున్నారు, అలాగే ఎప్పటికయినా అదోని జిల్లాగా



ఎర్పాటు చేసేది అందుకు కృషిచేసేది కూడా కూటమి ప్రభుత్వమే అని మీరు తెలుసుకొంటే మంచిది. ఇదే వైసిపి ప్రభుత్వం గతంలో అదికారంలో ఉన్నపుడు అదోని జిల్లాగా ఎర్పాటు చేయాలనే ఆలొచన అప్పుడు మీ జగన్మోహన్ రెడ్డి కి కలగలేదా?
అంధ్రప్రదేశ్ ప్రజల సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ అయినటువంటి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రువర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్లడం చూస్తూంటే ఓర్చుకోలేక ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నది మీరు మీ వైసిపి పార్టి కాదా? అదోని జిల్లా సాధన కోసం మేముకూడా మద్దతు తెలుపుచున్నామని అదోని డివిజన్ ప్రాంతవాసులమీద సవతిప్రేమ చూపిస్తే ప్రజలు మీ వైసిపి పార్టిని ఎప్పటికి నమ్మరు రాజారెడ్డి...
మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి గతంలో ఒక్కసారి మా పార్టిని గెలిపించండి అని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేతికి వచ్చిన తరువాత ఒక్క అభివృద్ధి కూడా రాష్ట్రంలో చేసిన దాఖలాలు లేవండి రాజారెడ్డి ....
ఒక్కటిమాత్రం తెలుసుకొండి అదోని జిల్లాగా ఏర్పాటు చెయ్యడానికి బిజెపి, టిడిపి మరియు జనసేన పార్టీలు కలసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని గుర్తుపెట్టుకొండి.

# ఘనంగా జాతీయ పింఛన్ దారుల దినోత్సవం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:పదవీవిరమణ చేసి, పెన్షన్ పొందుతూ, ప్రశాంత జీవనం సాగిస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, జీవితాంతం గుర్తుంచుకోవాల్సిన పెన్షనర్ హక్కుల పోరాట యోధుడు డి.యస్.నకారా చిరస్మరణీయుడని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెం పరాల నారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ పెన్షన్ల దినోత్సవం కార్యక్రమంలో పెన్షనర్స్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బి హరికుమార్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంపరాల నారాయణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు అనుకూలంగా, సుప్రీంకోర్టు నుండి చారిత్రాత్మక తీర్పును 1982 డిసెంబర్ 17. అందువలన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూపెన్షనర్ల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని నారాయణ మూర్తి అన్నారు . పెన్షన్ అనేది యజమాని ఇష్టాయిష్టాలు తో, దయతో ఇచ్చే ధనము కాదని,అది పెన్షనర్లకు స్థిరమైన హక్కు అని ఆయన అన్నారు గతములో ఉద్యోగి చేసిన సేవలను గుర్తించి ఇచ్చేదే పెన్షన్,వృద్ధాప్యంలో పెన్షన్ దారుడు గౌరవంతో, సుఖసంతోషాలతో సమాజంలో జీవించేందుకు చెల్లించేదిగా పెన్షన్ గా పరిగణించాలి అని పెన్షన్ దారుడు స్వశక్తిపై ఆధారపడి జీవించుటకు, కల్పించబడిన ఆర్థిక, న్యాయ పరంగా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్య గా చూడలే గానివేరువేరుగా చూడరాదు,పక్షపాత ధోరణితో వ్యవహరించరాదు అని నారాయణమూర్తి అన్నారు. డి.యస్.నకారా చేసిన కృషి ఫలితంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లుకు ముసురుకున్న చీకట్లు తొలగిపోయాయి అని నారాయణమూర్తి చెప్పారు. తొలుత గత సంవత్సరంలో మరణించిన విశ్రాంత ఉద్యోగులకు సంఘ సభ్యులందరూ మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రెజరీ అధికారి దత్తతేశ్వరరావు, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, సెక్రటరీ మూర్తి, కోశాధికారి ముస్తాఫ్ కలసి జ్యోతి ప్రజల చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో సునీల్ కుమార్ మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న ప్రతి ఉద్యోగి ఎప్పటికైనా రిటైర్డ్ కావాల్సిందేనని విశ్రాంత ఉద్యోగులకు తన వంతు సహకారం తప్పకుండా చేస్తానని ఆయన అన్నారు. మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగి ప్రశాంతంగా సర్వీ సు పూర్తి చేసి రిటైర్ అవ్వటం చాలా అదృష్టమని చేసిన సర్వీస్ గుర్తించి ఇచ్చేదే పెన్షన్ అని అన్నారు. సబ్ ట్రెజరీ అధికారి జే దత్తేశ్వరరావు మాట్లాడుతూ వివిధ కేడర్లో పనిచేసి పదవి విరమణ చేసిన ఉద్యోగులందరికీ మా శాఖ ద్వారా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని పెన్షన్



సక్రమంగా ఇవ్వడంలో మా శాఖ కృషి చేయడం జరుగుతుందని అన్నారు జనవరి ఒకటో తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ లోగా ప్రతి విశ్రాంతి ఉద్యోగి లైఫ్ సర్టిఫికెట్ తప్పకుండా ప్రభుత్వానికి సమర్పించాలని అందుబాటులో ఉన్న మీ ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా గాని, విశ్రాంతి సంఘ కార్యాలయం ద్వారా గాని, ఈ సేవ కేంద్రంలో గాని తప్పకుండా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎస్ టి ఓ కోరారు .అనంతరం 19 మంది సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు సంఘ %ూఎజఉశీబంశ్రీఎ% ఆధ్వర్యంలో సన్మానం చేసి సత్కరించారు భీమవరపు మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులందరికీ విందు ఏర్పాటు చేశారు పలువురు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ కోసం పోరాడిన మహానుభావుడు మహాయోధుడు డిఎస్ నకార కృషి త్యాగ ఫలితం మరువలేదని కొనియాడుతూ ఘన నివాళులర్పించారు



## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు....

పత్తికొండ
తుగ్గలి:మండల పరిధిలోనే బొందిమడుగుల గ్రామంలో బుధవారము వ్యవసాయ అధికారులు నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు అలాగే పంట మార్పిడి కూడా చేపట్టాలని తెలిపారు రైతుల అభివృద్ధి కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు రూ 20 వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సురేష్ బాబు, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, సర్పంచ్ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ ,సొసైటీ డైరెక్టర్ మోహన్ ,రైతులు పాల్గొన్నారు.



## హెల్మెట్స్ లేకుండా బైక్ నడిపిన వారికి చలానాలు..

చిలకలూరిపేట అక్షర విజేత
పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్కుమార్ తన సిబ్బందితో కలిసి బుధవారం చిలకలురిపేట రూరల్ రామచంద్రాపురం గ్రామ పరిధిలోని ఫ్లైఓవర్ క్రింద ట్రాఫిక్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా మోటార్సైకిళ్లు నడిపిన 20 మందికి చలానాలు విధించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని ఎస్ఐ అనిల్కుమార్ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని ఆయన అన్నారు.

# ఘనంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు..

రేపల్లె...
ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను రేపల్లె నియోజకవర్గం కొత్తపాలెం గ్రామంలో ఏపీ ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కోపనాతి నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు షర్మిళా రెడ్డికి తెలిపారు.. ఈ సందర్భంగా. నాగబాబు మాట్లాడుతూ ప్రత్యేక హొదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ సమిష్టిగా ఐక్యతతో ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని ఆయన అన్నారు ప్రత్యేక హొదా తో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరు నారాయణరావు కొక్కిలిగడ్డ చక్రపాణి గోరికపూడి మనోహర్ కొత్తపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు..

# సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మొదటి రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మల్లారం గ్రామ సర్పంచ్ అన్న%శీ%గోపి, గ్రామ వార్డ్ సభ్యులు విజయం సాధించడంతో బుధవారం జిల్లా కేంద్రంలోని డి.ఎస్.ఎన్ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించారు. అదేవిదంగా బాన్సువాడ నియోజకవర్గం మోస్రా గ్రామ సర్పంచ్ గా బిజెపి పార్టీ బలపరిచిన గుత్పే భూపాల్ రెడ్డి గ్రామ సర్పంచిగా విజయం సాధించారు. దీంతో ఆయనను కూడా అర్బన్ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికల్లో కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందాలని ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధికి ముందుండి అన్నివేళలా తోడ్పడాలని తెలిపారు.. పార్టీ అధిష్టానం బిజెపి కార్యకర్త నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రుల వరకు ఒకే దృష్టితో చూస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీకి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గెలిచిన బిజెపి పార్టీ అభ్యర్థులు ఏమాత్రం తలోగ్గకుండా కాంగ్రెస్ పార్టీ అవినీతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన వారికి సూచించారు. ఇందుకు బిజెపి అధిష్టానం జిల్లా పార్టీ అధిష్టానం ఎల్లవేళలా బిజెపి తరపున గెలిచిన వారికి మద్దతుగా నిలుస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి నడిపిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు బిజెపి పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.

# మంత్రాలయం లో 6వ రోజు దీక్ష బంద్

### - జేపీసీ కన్వినర్ రామతీర్థం అమ్రేష్

అక్షర విజేత మంత్రాలయం
శ్రీ మంచాలమ్మ దేవర సందర్భంగా భక్తులు, గ్రామ ప్రజల క్రౌడ్ నిమిత్తం ఆదోని జిల్లా సాధనకై కొనసాగుతున్న ఆరవ రోజు దీక్షను విరమించుకుంటున్నామని జేపీసీ కన్వీనర్ రామతీర్థం అంమ్రేష్ తెలియజేశారు, 18వ తేదీ నుంచి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు, ఈయన వెంట జేఏసీ నాయకులు ప్రసన్నకుమార్, మాల ఉసేని ఉన్నారు




# పోలవరం నియోజకవర్గంలో ఆరోగ్య మౌలిక వసతులకు భారీ ఊతం

### 75 ఆరోగ్య కేంద్రాలకు రూ.20 కోట్ల కేటాయింపు - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హర్షం

అక్షర విజేత జీలుగుమిల్లి
పోలవరం నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలలో ఉన్న 75 ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం మరియు ఆరోగ్యశాఖ సుమారు రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జీలుగుమిల్లిలోని జీఆర్కే జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తట్టుకోలేక వైసీపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేయడం తగదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగా రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, చిర్రి శ్రీనివాస్, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,కోనా కుమార్, పద్దం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై వి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాతనికీలు చేయడం జరిగింది
ఈ సందర్భంగా హెల్మెట్ల వినియోగంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.
రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై తెలిపారు.
ప్రతి ద్విచక్ర వాహనారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.



హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.
వాహనానికి సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు.
ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.
ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రమాదకరం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భీమరంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 100% పెంచడం దేశ ఆర్థిక వ్యవస్థకు భీమారంగానికి ప్రమాద కార్యాన్ని భీమ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ పేర్కొన్నారు. స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయాల్లో బుధవారం నిర్వహించిన జాతీయ పెన్షన్ దారుల దినోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే కానుక కాదని విశ్రాంతి ఉద్యోగుల హక్కుని అన్నారు. 1982 డిసెంబర్ 15న భారత సుప్రీమ్ కోర్టు తీర్పును ఆయన వివరించారు. ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సాంఘిక పద్ధతిగా పెన్షన్ను పరిరక్షించాలని ఆయన కోరారు. సమావేశంలో డి నర్సింహారావు, అప్పారావు, గంగాధర్, ఉమామహేశ్వరరావు, సుబ్బారావు, విశ్వేశ్వరరావు, జెవికె కామేశ్వరరావు, ఉద్యోగ సంఘ కార్యదర్శి సత్యనారాయణ, పద్మారావు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దె తమ కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం

**-: గ్రామాలను అన్ని విధాలు అభివృద్ధి చేయండి-: గ్రామాల అభివృద్ధికి ప్రత్యక నిధులు కేటాయిస్తాం**

**-: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**-: ఆయా గ్రామాల సర్పంచులను సన్మానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**





(ప్రతినిధి) ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో సంతోషదాయకమని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో అనేకచోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో సంతోషదాయకమన్నారు. అందులో భాగంగా పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామం నుండి పట్లోళ్ల భూమ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఎంతో గర్వకారణం అన్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని సూరెడ్డి. ఇటిక్యాల గ్రామం నుండి. కలాలి స్వప్న- సురేందర్ గౌడ్ ఆయా గ్రామాల వార్డు సభ్యులకు ఆయన నివాసంలో వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయంగా తమ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు కావున ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు తమ గ్రామాల అభివృద్ధి కోసం తాము ప్రత్యేక నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు కావున ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నుండి గెలుపొందిన ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ తమ గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి బా దకసాధకాలను వెనవెంటనే పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ పనిచేయాలన్నారు. అంతేకాకుండా త్వరలో జరగబోయే ఎంపీటీసీ. జడ్పిటిసి .ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాలకవర్గం సభ్యులు పలు గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి

**-: మైనార్టీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలి - నన్ను రాజకీయాల్లోకి లాగ కుండి**

**- : పుల్కల్ జుమా మజీద్ .సదర్ మొహమ్మద్ .తాజుద్దీన్**



పుల్కల్ (ప్రతినిధి) ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అంతేకాకుండా తమ సమస్యలను త్వరతగతిన పరిష్కరించుకోవాలని పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న జుమ్మా మజీద్. సదర్ అయిన మొహమ్మద్ తాజుద్దీన్ అన్నారు అంతే కావున తనను రాజకీయాల్లోకి లాగ వద్దన్నారు తాను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నానన్నారు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒక పార్టీ వైపే కొమ్ము కాసినట్లు పలు దినపత్రికల్లో వార్తలు రాయడం తమకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కావున దయచేసి తమను ఏ రాజకీయ పార్టీ వైపు లాగ వద్దన్నారు తమ ఉద్యోగం తాము చేసుకుంటున్నామన్నారు అంతే తప్ప తాము ఏ రాజకీయ పార్టీల వైపు తాను ఏ ఒక్క నాడు తాను మాట్లాడలేదన్నారు కావున తమ ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నదే తమ ఏకైక లక్ష్యం అన్నారు. తమ గ్రామ ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలను అందజేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు ఇప్పటికైనా తమ పేరును ఏ రాజకీయ పార్టీ వైపు రాకుండా చూడాలని ఆయన అన్నారు.

# నాకు ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..

**-: ఈ సోజిపేట గ్రామ. ఉపసర్పంచ్ .బేగరిరవికుమార్-: గ్రామ అభివృద్దె తమ ఏకైక లక్ష్యం**



పుల్కల్ (ప్రతినిధి) ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల పరిధిలోని ఈ సోజిపేట గ్రామంలో కాంగ్రెస్ . బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు .హెూరాహెూ రీన తలపడ్డారు. అయినప్పటికీ అట్టి సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ నాయకుడైన లక్డారం. విజయేందర్ రెడ్డి గెలుపొందారు. అదే సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అయిన బొంత రెడ్డి .నారాయణరెడ్డి ఆయన చేతుల్లో ఓడిపోయారు కావున ఓటమిపాలైన నారాయణరెడ్డి కి ఆయన వర్గానికి ఐదు స్థానాలు వార్డు సభ్యులుగా గెలవడం ప్రశ్నార్థకంగా మారింది మొత్తం గ్రామంలో 8 వార్డు లు కాగా గెలిచిన అభ్యర్థికి. కేవలం మూడు వార్డులే. దక్కడంతో ప్రతిపక్ష పార్టీ అయినా బి. ఆర్. ఎస్ పార్టీ నాయకునికి. ఐదు వార్డు రావడంతో బి ఆర్ ఎస్ పార్టీ తరపున గ్రామంలోని నాలుగో వార్డులో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందిన బేగరి రవికుమార్ గారికి గ్రామ ఉప సర్పంచ్. పదవి ఇవ్వడం గర్వకారణం. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ అభ్యర్థి బేగరి రవికుమార్ మాట్లాడుతూ తమ నాల్గవ .వార్డు సభ్యులు తమపై నమ్మకంతో తమను ఓటు వేసి గెలిపించినందుకు వారు వారి వార్డు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు అంతేకాకుండా తమకు ఉప సర్పంచ్ పదవి రావడంతో గ్రామ సర్పంచితో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృ ద్దె ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు. కావున తమకు ఓటు వేసిన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి-వరంగల్ ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన కొండా మురళీధర్ రావు**

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 17 ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజలు క్యాంప్ ఆఫీస్ చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధక బాధకాలను సహృదయంతో విన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ఇలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను నిర్భయంగా సంప్రదించవచ్చని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని భుజాన పార్టీ జెండా మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు సరైన గుర్తింపు వచ్చేలా వారికి కావలసిన పదవులను దక్కేలా చేస్తానని ఈ సందర్భంగా కొండ మురళి తెలిపారు. అందరం కలిసి మెలిసి ఉండాలని ఐక్యమత్యం చాటాలన్నారు. కార్యకర్తలకు నాయకులకు పార్టీ పరంగా గౌరవ మర్యాదలు దక్కే విధంగా తాను పాటు పడతానని ఈ సందర్భంగా తెలిపారు. కొండా దంపతులు వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటారని ఎలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా కొండా మురళి తెలిపారు.



# చేసిన అభివృద్ధికి 2వ సారి తిరిగి సర్పంచ్ గా వారికే పట్టం కట్టిన గ్రామ ప్రజలు



రాయికోడ్ 17డిసెంబర్) రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మహ్మదాపూర్ గ్రామ సర్పంచ్ గా అశ్విని సంగమేశ్వర్ పాటిల్ గెలుపొందారు. ఇంతకు ముందు సర్పంచ్ గా సంగమేశ్వర్ పాటిల్ చేసిన అభివృద్ధి పనులే గెలిపించాయని అభిమానులు చెబుతున్నారు. నాడు భర్త సర్పంచ్ నేడు భార్య సర్పంచ్ గా గెలిచి మహ్మదాపూర్ సర్పంచ్ పీఠంపై స్వతంత్ర అభ్యర్థిగా ఆశీనులయ్యేందుకు సిద్ధమయ్యారు. గ్రామంలో వారి కుటుంబం ప్రజలకు చేసిన సేవను గుర్తించి మళ్ళీ వారికే సేవ చేయడానికి పట్టం కట్టారని అభిమానులు అంటున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



సంగారెడ్డి, డిసెంబర్ 17 ) జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

# మంత్రి సీతక్కతో మర్యాదపూర్వక భేటీ సర్పంచ్ రేణుక వెంకట్

**-ముప్పారం గ్రామ అభివృద్ధిపై సానుకూల హామీ**



ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 17 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోనీ ముప్పారం గ్రామ అభివృద్ధిపై చర్చించేందుకు సర్పంచ్ రేణుక వెంకట్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సీతక్క ను ఆహ్వానించారు. ముప్పారం గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో తనవంతు కీలక పాత్ర పోషిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. త్వరలోనే పంచాయతీరాజ్ శాఖ నుంచి ముప్పారం గ్రామానికి నిధులు మంజూరు కావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో వాడవాడ తిరిగి గుర్తించిన సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా, ప్రథమ ప్రాధాన్యాలుగా రహదారులు, డ్రైనేజీలు, రెండు కల్వర్టుల నిర్మాణానికి అంగీకారం తెలిపారు. ఇది ముప్పారం గ్రామ అభివృద్ధికి శుభసూచకమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సేవతోనే ప్రజల హృదయాలు గెలవాలి



జహీరాబాద్ నియోజకవర్గంలోని ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల మూడు విడతలో బి అర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఘన విజయం సాధించారు అని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పాలనలో బాధ్యత అత్యంత కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు పని చేయాలని సూచించారు..అలాగే, బి అర్ ఎస్ పార్టీ సర్పంచుల విజయం వెనుక పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఉందని కొనియాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన బీజేపీ నాయకులు

**- గులాబీ కండువా లతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాణిక్ రావు**



జహీరాబాద్ మొగుడంపల్లి మండలం ఇప్పెపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన నాయకులు ,మాజి ఎంపీటీసీ తుకారాం, రామ్ శెట్టి,గ్రామ అధ్యక్షులు ప్రభు,మాల్ శెట్టి,ఆనంద్ కుమార్,సునీల్ శెట్టి, బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువాలు తో బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ,మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి గారు,గ్రామ మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ తదితరులు ఉన్నారు.



# పోరాట యోధుడు, పేదల పెన్నిధి కామ్రేడ్ కొరిశపాటి రమణారెడ్డి మృతి

**-నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు**





గుడ్లూరు,
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, గుడ్లూరు పార్టీ నిర్మాత, కామ్రేడ్ కొరిశపాటి రమణారెడ్డి (87) బుధవారం ఉదయం మృతి చెందారు. తెలిసిన వెంటనే సిపిఎం గుడ్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో, ఎర్రగుడ్డ కప్పి, సుత్తి కొడవలి నక్షత్రం గల జెండాను మృత దేహంపై ఉంచి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మూలం రమేష్ సిపిఎం రాష్ట్ర మాజీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాల అంజయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరకాల దయాకర్, పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కామ్రేడ్ రమణారెడ్డి, తన చిన్ననాటి నుంచి, భౌతిక వాద దృక్పథాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర వహించాడు. బావ వాదాన్ని వ్యతిరేకిస్తూ, భౌతిక వాదం సరైనదని, స్మశానములో ఒక రాత్రంతా నిద్రపోయి నిరూపించాడు. కమ్యూనిస్టు పార్టీ ద్వారా మాత్రమే ఈ దోపిడీ అంతమవుతుందని, గుడ్లూరులో పెత్తందారీ వర్గానికి వ్యతిరేకంగా, సిపిఎం పార్టీ 1979 సిపిఎం ను నిర్మించి, అనేకమంది యువకులను చేరదీసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశాడు. భూ పోరాటంలో తనకు వచ్చిన ఎకరం భూమిని, వదిలివేసి పేద కుటుంబానికి ఇవ్వాలని నిర్ణయించుకొని పార్టీ కార్యకర్తలకు ఆ భూమిని ధారావత్సం చేశాడు. అంటే ఎక్కడలేని మక్కువ.ఆ కామ్రేడ్ చనిపోవడం పార్టీ కి, వారి కుటుంబానికి తీరని లోటని, ఆ కామ్రేడ్ కి జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర నాయకులు మూలం రమేష్, జాలా అంజయ్య తెలియజేశారు. అనంతరం ఎర్రజెండాలతో సాయంత్రం నాలుగు గంటలకు అంతిమయాత్ర నిర్వహించి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, జి వెంకటేశ్వర్లు, ఎస్ ఏ గౌస్, కుమార్, సీనియర్ నాయకులు, మద్దిశెట్టి జాలయ్య, దామా కృష్ణయ్య. ఎం వెంకటేశ్వర్లు, ఇరువూరి బ్రహ్మయ్య, నూతలపాటి వెంకటేశ్వర్లు, పూసల పాలయ్య, వి. సిద్దయ్య డి బాలకోటయ్య, ఎన్ తిరుపాలు, సుంకర విజయలక్ష్మి, గుత్తి మల్లికార్జున, ఎం ప్రసాద్, కే మాలకొండయ్య, రామాల శివరామరెడ్డి, కొమరగిరి అంజయ్య, కుటుంబ సభ్యులు, కొరిశపాటి, బాలిరెడ్డి, అంజిరెడ్డి, రామచంద్రారెడ్డి, వారి బంధువులు తదితరులు పాల్గొని దహన సంస్కారాలు నిర్వహించారు.

# ఘనంగా వై.ఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు -తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి డిసెంబర్ ,17 :శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిళా రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వ వైభవం సంతరించుకుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల్లో మమేకమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపుతూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడుపుతున్నటువంటి గొప్ప నాయకురాలు వైఎస్ షర్మిల రెడ్డి ని అదేవిధంగా మాట ఇస్తే తప్పని కుటుంబం వైయస్ కుటుంబమని, పోరాటాలకు స్ఫూర్తి వైయస్ షర్మిల రెడ్డి ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య, మహేష్,అరవింద్, నాగరాజు, అరుణ్, చరణ్, మునిరాజ, ప్రవీణ్, గురుసాయి, తరుణ్ ,అతిథి, సంజయ్, రామ,విజయ్ తదితరులు పాల్గొన్నారు

# చూపరులను ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

పలమనేరు డిసెంబరు 17,పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) చూపరులను ఆకట్టు కున్నది.ఈ కార్యక్రమానికి మండలం లోని మొత్తం 10ఉన్నత పాఠశాలల నుంచి దాదాపుగా 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అందులో నుంచి ఏడు అంశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగింది. ఇందులో ఏడు గ్రూప్ ఎగ్జిబిట్స్,రెండు వ్యక్తిగత విద్యార్థి ఎగ్జిబిట్స్,రెండు ఉపాధ్యాయ ఎగ్జిబిట్స్ లకు సర్టిఫికెట్ మరియు బహుమతులు ఇచ్చారు.గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 19వ తేదీన నిర్వహించే జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిత్తూరు నందు పలమనేరు మండలం తరపున పాల్గొనవలసి ఉంటుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి,బాలసుందరం అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్,ఉర్దూపాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబ్జు,పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,సి.ఆర్.ఎమ్.టిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# నూతన జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర అన్నకు ఘనంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు..

వెలిగండ్ల, : కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి బుధవారం వెలిగండ్ల లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఇంద్రభూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి పాల్గొని పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి నూతన జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్యామల మాట్లాడుతూ, విజన్ ఉన్న లీడర్ అని ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తూ అనేక నూతన కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందిస్తున్న ప్రజా నాయకుడు మన ఉగ్ర అన్న అని తెలిపారు. రాబోవు రోజుల్లో మరెన్నో ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని మన నాయకుడికి అందించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు, పార్టీ నాయకులతో కలసి అభినందనలు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రభూ పాల్ రెడ్డితో పాటు, మాజీ పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, సాల్మన్ రాజు, లక్ష్మీనారాయణ, మండల క్లస్టర్ ఇంచార్జి మీనిగా కాశయ్య, మండలంలోని వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు,తదితరులు పాల్గొని నూతన జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర అన్నకు శుభాకాంక్షలు తెలిపారు

# ఉదయగిరి నియోజకవర్గం కాపు జేఏసీ యువజన అధ్యక్షుడుగా పత్తి సుబ్బారావు నియామకం

కావలి, ;ఉదయగిరి నియోజకవర్గం కాపు జేఏసీ యువజన



అధ్యక్షుడిగా పత్తి సుబ్బారావు ను రాష్ట్ర అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నియమించారు.ఈ సందర్భంగా పత్తి సుబ్బారావు నెల్లూరు జిల్లా అధ్యక్షులు దాసరి కిషోర్ రాయల్ కి మరియు ఉదయగిరి నియోజకవర్గ కాపు నాయకులకు ధన్యవాదాలుతెలిపారు.మిత్రులకు కుటుంబ సభ్యులకు కాపు కుటుంబం కోసంనాశక్తి కొద్ది సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# 30 ట్రాఫిక్ స్థాపర్స్ అందజేసిన నాగార్జున సిమెంట్ కంపెనీ

కావలి, కావలి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కోసం




నాగార్జున సిమెంట్ కంపెనీ వారు 30 స్టాపర్స్ ను కావలి డిఎస్పీ శ్రీధర్ కు బుధవారం అందజేశారు.. డిఎస్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వీటిని కంపెనీ ప్రతినిధులు డిఎస్పీ కి అందజేశారు. నాగార్జున సిమెంట్ కంపెనీ యాజమాన్యంను డిఎస్పీ శ్రీధర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి. శ్రీధర్, నాగార్జున సిమెంట్ కంపెనీ సీనియర్ మేనేజర్ ఆనందరావు, జిల్లా సేల్స్ డీలర్ డి. వెంగయ్య పాల్గొన్నారు.

# గ్రంధి యానాదిశెట్టి ద్వితియ వర్ధింతిఆర్యవైశ్య సోదరులకు, టిడిపి నాయకులకు, గ్రంధి అభిమానులకు ఆహ్వానం...



కావలి, ;ఆర్యవైశ్య దిగ్గజం,వాసవి మాత ముద్దుబిడ్డ, రాజకీయ అపరచాణిక్యుడు అందరివాడు,అజాతశత్రువు,మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుస్వర్గీయ గ్రంధి యానాది శెట్టి రెండవ వర్ధంతి సందర్భంగా అనగా (18-12-2025) గురువారం ఉదయం 9 గంటలకు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఏర్పాటు చేసియున్న కాంస్యవిగ్రహమునకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించెదురు.కావున ఆర్యవైశ్య నాయకులకు, తెలుగు దేశం పార్టీ, కూటమి నాయకులకు,గ్రంధి అభిమానులకు, సహచరులకు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నశ్రీమతి పోతుగంటి అలేఖ్య.చైర్మన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ, కావలి.

# అంగన్వాడీ సిబ్బందికి 5+ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**-టీచర్లు, వర్కర్ల సమస్యలన్నీ పరిష్కరిస్తాం-తల్లికి వందనం పథకం వర్తించేలా కృషి చేస్తా**
**-చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి**
**-అంగన్వాడి సిబ్బందికి సూచించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**









కందుకూరు, :అంగన్వాడి టీచర్లు మరియు వర్కర్లకు ప్రభుత్వం అందిస్తున్న అధునాతన 5జి ఫోన్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పంపిణీ చేశారు. కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలో 154 మంది, ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో 184 మందికి ఫోన్లు స్వయంగా అందించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారం సక్రమంగా అందేలా అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం పథకం అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని అన్నారు. అంగన్వాడి టీచర్లకు గ్రాట్యుటీని 20వేల నుంచి లక్ష రూపాయలకు, వర్కర్లకు 20వేల నుంచి 40 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే సరుకులు, స్టాకు, ఖర్చులు, అటెండెన్స్ వివరాలన్నీ ఇకనుంచి ఫోన్లలోనే నమోదు చేయాల్సి ఉంటుందని సిబ్బందికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా తమకు ఇస్తున్న 11,500 రూపాయల జీతం సరిపోవడంలేదని, జీతం పెంపు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వర్కర్లు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిడిపిఓ ఉషారాణి, ఉలవపాడు మండల సిడిపిఓ మాధవి లత, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి ఏర్వ మనోహర్ రెడ్డి అండ:

**- 43 వేల విలువైన సిసి కెమెరాలు వితరణ**



తర్లుపాడుతాము చదువుకున్న పాఠశాల మీద మమకారంతో, ఆ విద్యాసంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించడం అభినందనీయమని తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. సుధాకర్ బాబు పేర్కొన్నారు. తర్లుపాడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 2007-2008 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం సి.ఆర్.పి.ఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఏర్వ మనోహర్ రెడ్డి తన సొంత ఖర్చులతో పాఠశాలకు భద్రత నిమిత్తం సిసి కెమెరాలను వితరణగా అందజేశారు.వివరాల్లోకి వెళితే పాఠశాల ప్రాంగణంలో భద్రతను పర్యవేక్షించేందుకు మరియు క్రమశిక్షణను మెరుగుపరిచేందుకు సుమారు 43 వేల రూపాయల విలువైన సిసి కెమెరాల సెట్‌ను మనోహర్ రెడ్డి కొనుగోలు చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పరికరాలను ఆయన ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబుకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. దేశ సేవలో ఉంటూనే, తాను చదువుకున్న మూలాలను మర్చిపోకుండా పాఠశాల బాగు కోసం ఆలోచించిన మనోహర్ రెడ్డిని కొనియాడారు. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల పాఠశాల ఆస్తుల రక్షణతో పాటు విద్యార్థుల కదలికలను గమనించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏర్వ మహీధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# రెవిన్యూ శాఖలో ప్రక్షాళన జరగాలి

**- సమస్యల్లో ఎక్కువ భాగం భూములకు చెందినవే**
**-అధికారులు బాధ్యతగా ఎందుకు పనిచేయరు ?- రైతుల్ని నెలల తరబడి తిప్పుకుంటారా ?**
**- ఇకనైనా మారండి.. లేకుంటే రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తా-రెవిన్యూ అధికారులకు ఎం ఎల్ ఏ సీరియస్ వార్నింగ్**
**-ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**








ఉలవపాడు,
భూసమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారుల పనితీరు సక్రమంగా లేదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉలవపాడు మండలం ఆత్మకూరులో బుధవారం గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ హాజరయ్యారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన రీసర్వే మొత్తం తప్పుల తడక అని, ఒకరి భూమిని మరొకరి పేరు మీద ఆన్లైన్ చేయడం, భూవిస్తీర్ణంలో హెచ్చుతగ్గులు లాంటి అనేక పొరపాట్లు జరిగాయన్నారు. వాటిని సరిచేసుకునేందుకు రైతులు నెలల తరబడి తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వల్ల భూసమస్యల పరిష్కారం వేగంగా జరగడంలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భర్త మరణించిన పక్షంలో, భార్య పేరు మీద మ్యుటేషన్ చేయడానికి కూడా నెలల తరబడి ఎందుకు తిప్పుకుంటున్నారని అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. గ్రామసభల్లో వచ్చిన అర్జీల గురించి పట్టించుకోకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులపై రైతుల్లో రోజురోజుకూ అసహనం పెరిగిపోతోందని ఎమ్మెల్యే అన్నారు. ఇకపై రైతుల నుంచి వచ్చే ప్రతి అర్జీని వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిందేనని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఒక సమస్యపై గ్రామ సభలో అర్జీ ఇస్తే మళ్లీ గ్రామసభ జరిగే లోపే దానికి పరిష్కారం చూపాలన్నారు. రెవిన్యూలో ప్రక్షాళన జరగాలని, అధికారులు ఇకనైనా పనితీరు మార్చుకోకపోతే, రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో భూములకు సంబంధించి సమస్యలు వచ్చినప్పుడు, ముందుగా గ్రామ పెద్దలు వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ గ్రామసభల్లో అర్జీ ఇచ్చిన తర్వాత, అది పరిష్కారం అయ్యేవరకు నిరంతర పరిశీలన ఉంటుందని చెప్పారు. ఒకవేళ పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను కూడా అర్జీదారులకు తెలియచేయాలని అధికారులకు సూచించారు. స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకపోతే, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి శ్రీనివాసులు, ఎంపీడీవో బి సురేష్, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లి అవినాష్, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, పార్టీ నాయకులు బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, దేవినేని హనుమంతరావు అమరనేని శ్రీహరి, అమరనేని నాగయ్య, నాళం నారాయణరావు, నాళం పరమేశ్వరరావు, పోలుబోయిన శ్రీనివాసులు, చిరుతోటి గిరి, గంటా కృష్ణ, దాసరి వెంకటరావు, చింతల సింగయ్య, అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, బత్తిన రమేష్, మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**-రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం సంఘానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**






కందుకూరు, :కందుకూరు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 41 వ వార్షికోత్సవం సందర్భంగా 75 సంవత్సరాలు దాటిన సభ్యులకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జనార్ధనస్వామి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులను సన్మానించారు. చిన్నప్పటి తన గురువు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించడంతోపాటు ఆయనకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. సంఘం భవనానికి మరమ్మత్తులు, ఇతర సౌకర్యాలను కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో తనను ఆదరించిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగుల బాగోగులు చూసుకునే బాధ్యత పాలకులపై ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఆ బాధ్యతను విస్మరిస్తే ఏం జరుగుతుందో గత ఎన్నికల్లో చూసామన్నారు. ఎన్నికలకు ముందు తాను ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నప్పుడు... నాలుగు నెలలకు ఒకసారి పెన్షన్ ఇస్తున్నారని, తాము ఎలా బతకాలని చెబుతూ, ఓ రిటైర్డ్ ఉద్యోగి కన్నీళ్లు పెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగుల కష్టాలన్నీ తీరిపోయాయన్నారు. జీతాలు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలు అన్ని సకాలంలో అందుతున్నాయని చెప్పారు. చివరిగా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చిమ్మిరి నరసింహం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంటూరి మాల్యాద్రి ట్రెజరర్ పి.శ్రీనివాసరావు, అసోసియేటివ్ సహఅధ్యక్షులు కే చిన్నయ్య, మరియు విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు సెల్ ఫోన్లు అందజేత.



కడియం అంగన్వాడి సూపర్ వైజర్లు , టీచర్ల కు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు (5జి మొబైల్స్) ను రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బుధవారం అందజేశారు. మండలంలోని కడియపులంక కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన గోరంట్ల సెల్ ఫోన్లు అందజేసి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల పనితీరు , చిన్నారుల స్థితిగతులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపర్చేందుకు మొబైల్స్ ఉపయోగపడతాయనిపేర్కొన్నారు. కడియం మండలానికి 82 సెల్ ఫోన్లు మంజూరయ్యాయని, సక్రమంగా వినియోగిస్తూ, మంచి ఫలితాలు సాధించి ప్రభుత్వానికి పేరు తేవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్లు , టీచర్లు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గురువర్యులు కరువది రాధాకృష్ణమూర్తి మాష్టర్‌కి అశ్రునయనాలతో నివాళులు



కావలి, ;మంచి మనసు,మానవీయత,మృదువైన మాటలు, ఉన్నత సంస్కారం కలవారు.రాధాకృష్ణ మూర్తి మాష్టర్ ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు.వారి దగ్గర చదుకున్నవారు అనేక మంది ఉన్నత స్థానాలలో వున్నారు. వారు ఆదర్శనీయులు. రాధాకృష్ణమూర్తి మాష్టర్ మరణం విశ్వోదయ, జవహర్ భారతి, విద్యార్థి లోకానికి తీరని లోటు. వారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, అశ్రునయనాలతో నివాళులు అర్పించిన పూర్వ విద్యార్థులు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభం

**ఎంపిడిఓ వెంకటేశ్వరరావు జనవరి 12 వరకు సర్వే నిర్వహణ**



గుడ్లూరు, :ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించింది.ఈ సర్వే డిసెంబర్ 18 నుంచి జనవరి 12 వరకు ఇంటింటికీ సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సర్వే ప్రధానంగా వ్యక్తిగతంగా, సామాజికంగా, కుటుంబ పరంగా, విద్య ఉద్యోగ ఆదాయం పరంగా సమగ్ర సర్వే నిర్వహించబడుతు అన్ని కీలక వివరాలు యూ ఎఫ్ ఎస్ యాప్‌లో ఈ కెవైసి తో నమోదు చేస్తారు. ఈ డేటాతో నిజమైన లబ్ధిదారులకు పెన్షన్, రేషన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ఖచ్చితంగా చేరుతాయి. ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ కూడా సులభం అవుతుంది. సర్వే మిస్ అయితే అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ఈ సర్వేకి వచ్చిన వారికి ఆధార్, ఇంటర్నెట్ ఆన్ చేసి, పాన్, ఓటర్ ఐ డి లు తప్పనిసరిగా ఇవ్వాలి. గ్రామ ప్రజలందరూ గ్రామంలో లేని గ్రామస్తులు అందర్నీ పిలిపించి వారందరూ ఇంటి వద్దనే ఉండి సంబంధిత డాక్యుమెంట్లతో ప్రతి ఒక్కరు ఈ సర్వే కు వచ్చిన సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరడమైనది.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం లో పాల్గొన్న మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి

తర్లుపాడుతర్లుపాడు మండలం లో నాగేళ్ళముడుపు గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ముఖ్య అతిగా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మార్కాపురం డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చేపట్టవలసిన వ్యవసాయ లో మార్పులు గురించి రైతులకు వివరించారు. తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అన్నారు అనంతరం మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా లాభాలు పొందే విధంగా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. రైతన్న మీకోసం ద్వారా సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి రైతులకు అవసరం అయిన వ్యవసాయ యంత్రాలు నమోదు చేశారని తెలియజేశారు. రైతులకు అండగా ప్రభుత్వం, అధికారులు పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అనంతరం కంది పంట ను అధికారులు మరియు రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో తర్లుపాడు మండలం నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్లకాసయ్య, కందుల విక్టర్ జోనాథన్, జాన్, భాషపతి రెడ్డి, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు క్లస్టర్ ఇంచార్జి మేకల వెంకట్ కైరు ,నాగె ళ్ళముదపు గ్రామ నాయకులు చిట్టిబాబు శలమారెడ్డి శ్యాం ప్రతాప్ రైతులు, డిప్యూటీ ఎంపీడీవో జి రాఘవరావు మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి, హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, వెటర్నరీ డాక్టర్ విష్ణువర్ధనరెడ్డి, ఏపిఎం రమేష్ ,రాజా సిబ్బంది, వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, అరవింద్, గణేష్, దేవేంద్ర పాల్గొన్నారు.



# గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

## ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్





తుగ్గలి మండలం( మారెళ్ళ) డిసెంబర్ 17వ తేదీ ( ) గ్రామీణ ప్రాంతాల లో అభివృద్ధి పనులు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని మారెళ్ళ? బొందిమడుగుల గ్రామాల మధ్యన నూతనంగా రూ 49.50 లక్షల తో నిర్మించిన బ్రిడ్జి ను, బొందిమడుగుల గ్రామంలో రూ 9.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఎం రమేష్, వడ్డే రంగస్వామి, మాబు,మోహన్, బైక్ ర్యాలీ తో భారీఎత్తున స్వాగతం పలికారు.సర్పంచ్ చౌడప్ప, సింగల్ విండో డైరెక్టర్ మోహన్, సర్పంచు సలహాదారుడు ప్రతాప్ యాదవ్, టిడిపి నాయకులు వెంకటరాముడు, జిన్నా మాబు, , స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ కు మేళతాళాలు, డ్రమ్స్ వాయిద్యాల మధ్య బాణా సంచులు కాల్చుతూ ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల వైసిపి పాలనలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. మారెళ్ళ ,బొందిమడుగుల గ్రామాల మధ్య ఉండే బ్రిడ్జి కూలిపోవడంతో ఈ గ్రామాల మధ్య ప్రజలు రాకపోకులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అన్నారు. 5 సంవత్సరాలలో బ్రిడ్జి నిర్మాణ పనులు ను గత వైసిపి ప్రభుత్వం చేపట్టలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి గ్రామం లో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం, పాఠశాలలకు ఎంతమంది విద్యార్థులు వెళుతుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ15 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఉచిత, సిలిండర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హత బట్టి రూ4 వేలు, రూ 6 వేలు,రూ 10 వేలు,రూ 15 వేలు కు పెంచడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ,మారెళ్ళ సహకార సంఘం అధ్యక్షులు వై ప్రభాకర్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, బిజెపి యువనాయకులు నరేష్,పి ఆర్ డి ఈ శేషయ్య, ఈ వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ దేవనబండ దశరథ రామిరెడ్డి, టిడిపి నాయకులు తిరుపాల్ నాయుడు,ఎద్దులదొడ్డి శ్రీనివాస్ నునసారాళ్ళ రంగారెడ్డి, సత్య ప్రకాష్,దేవేంద్ర, లింగనేని దొడ్డి రాముడు, దేవేంద్ర, రామారావు, నల్లగుండ్ల రవి, మునీంద్ర గౌడు, మహేష్ గౌడ్,మరేళ్ళ వెంకటరాముడు, డి.వెంకట్రాముడు, శివశంకర్, కొట్టాల వెంకట్రామ చౌదరి, బర్మా వీరేష్, మసాలా శీను, రాంపల్లి శ్రీనివాసులు, సోమశేఖర్ గౌడ్, గంగసాని మోహన్, తలారి శ్రీరాములు, తుగ్గలి వల్లే వెంకటేష్ బెస్త కృష్ణయ్య, యడవెలి తిమ్మప్ప, చెన్నంపల్లి రామయ్య, కోటేష్ గౌడు, అక్బర్ బాషా, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం.

కర్నూల్, డిసెంబర్ 17వ తేదీ (

కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు రాత్రి, తెల్లవారుజామున తిరిగే వాహనాలలో సరైన భద్రతా చర్యలు , జాగ్రత్తలు పాటించాలని కర్నూల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు భారీ వాహనాలకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలో హైదరాబాద్- బెంగుళూరు, హైదరాబాద్ %-% చైన్నై ల నేషనల్ హైవే %-% 40, నేషనల్ హైవే %-% 44 ల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా,



పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలియజేశారు.

# బి.ఎస్.ఎన్.ఎల్ ఆధ్వర్యంలో ఉచిత టెలికాం నైపుణ్య శిక్షణ కోర్సులు

కర్నూల్, డిసెంబర్ 17వ తేదీ (

ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు మరియు డిప్లమా ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ఉద్యోగ అవకాశాలతో ఉచిత టెలికం స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభించినదని బిఎస్ఎన్ఎల్ కర్నూల్ బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి రమేష్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (%ూవీఖవ్%) పథకం కింద భారత ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ ఎ (%మీణజు%) సహకారంతో భారత్ సంచార్ నిగం లిమిటెడ్( %దీూచీూ%) టెలికాం రంగంలో ఉచిత నైపుణ్య అభివృద్ధి కోర్సులను అందిస్తోంది.

ఈ కోర్సులు ముఖ్యంగా ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు మరియు డిప్లమా ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల కోసం ఉద్దేశించబడినవి.

అందుబాటులో ఉన్న కోర్సులు :

వైర్లెస్ టెక్నీషియన్, బ్రాడ్బ్యాండ్ టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్ మరియు ఆప్టికల్ ఫైబర్ స్ప్లై సర్ .

ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ మరియు హాండ్స్ ఆన్ శిక్షణను అందించడంతోపాటు ఉద్యోగ నియామక సహాయం ( JOB ASSISTANT ) కూడా కల్పిస్తాయి .

ఈ శిక్షణ కార్యక్రమాలు బిఎస్ఎన్ఎల్ ప్రాంతీయ టెలికాం శిక్షణ కేంద్రం (ఆర్టిటిసి) ,ఎర్రగడ్డ, మెట్రో పిల్లర్ నెంబర్ 977, హైదరాబాదులో 22 12 2025 నుంచి ప్రారంభమవుతాయి.

22.12.2025 నుండి ప్రారంభమయ్యే కోర్సులకు సీట్లు చాలా పరిమితంగా ఉన్నాయి.

అందువల్ల నిజంగా ఆసక్తి ఉన్న అభ్యర్థులు మాత్రమే 19.12.2025 తేదీన ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు %=ుజ% కార్యాలయంలో ప్రత్యక్షంగా హాజరై నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయబడుతుంది.

నమోదు సమయంలో ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్ బుక్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా సమర్పించాలి.

ఈ కోర్సులు పూర్తిగా ఉచితం మరియు 18 సంవత్సరాలు పైబడిన నిరుద్యోగ యువతకు ముఖ్యంగా ఐటిఐ పాస్అవుట్ మరియు డిప్లమో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి.ఆసక్తిగల మరియు అర్హత ఉన్న అభ్యర్థులు www.rttchyd.bsnl.co.in వెబ్సైట్లో నమోదు చేసుకోవాలి.

మరిన్ని వివరాలు మరియు సంబంధిత అధికారుల సంప్రదింపు నంబర్ల కోసం అభ్యర్థులు %=ుజ% వెబ్సైట్ను సందర్శించగలరని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి రమేష్ గారు తెలిపారు.



# మత్తు పదార్థాల నియంత్రణ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన. పత్తికొండ సిఐ జయన్న

పత్తికొండ ,డిసెంబర్ 17వ తేదీ ( ၊

అఖిల భారత యువజన సమైక్య AIYF ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ వాల్ పోస్టర్లను పత్తికొండ సిఐ ఏ జయన్న గారి చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీఐ జయన్న గారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని విద్య వైద్యం ఉద్యోగం వ్యాపారం వంటి విషయాలపై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తు వైపు నడవాలని మాట్లాడడం జరిగింది అఖిల భారత యువజన సమైక్య జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య గారు మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని రాబోయే తరాలకు మార్గదర్శక నిలవాలని మారకద్రవ్యాలకు అలవాటు పడకూడదని మంచి చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు పొందాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు గారు అఖిల భారత యువజన సమైక్య మండల కార్యదర్శి అల్తా హుస్సేన్ సిపిఐ పందికోన శాఖ సెక్రెటరీ ఎన్ రవికుమార్ అఖిల భారత విద్యార్థి సమైక్య మండల కార్యదర్శి శివ చిన్నముని కొత్తపల్లి హనుమన్న హుస్సేన్ అఖిల భారతీయ యువజన సమైక్య పట్టణ కార్యదర్శి విజయ్ ఏ ఎస్ ఐ శివాజీ నాయక్ యువకులు పాల్గొనడం జరిగింది

# ఫజులుల్లా ఖాన్ చరిత్ర గురించి బుక్ విడుదల చేసిన ప్రజా సంఘం నాయకులు.

కోడుమూరు ,డిసెంబర్ 17వ తేదీ

అల్లూరి సీతారామరాజుకి అండగా నిలిచిన ముస్లిం యోధులు ఫజులుల్లా ఖాన్ మరియు షేక్ మదీనా గార్ల చరిత్ర ను బయటకు తీసి ప్రపంచానికి తెలియజేయడానికి కృషిచేసిన ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నాసిర్ అహ్మద్ రచించిన పుస్తకం ఆవిష్కరణ ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ముస్తఫా అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంతియాజ్ భాష, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆంధ్రయ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మునిస్వామి, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ ప్రభాకర్, సిపిఎం పార్టీ నాయకులు గపూర్మియా, మండల ఖాజీ హాజీ భాష ,తెలుగుదేశం పార్టీ నాయకులు దావూద్ ,జంజం మసీదు ముతవల్లి గద్వాల రఫీక్, చర్చి ప్రధాన పాస్టర్ సామ్యూల్, సిఐటియు మండల అధ్యక్షులు జిపి వీరన్న, ఆవాజ్ మండల నాయకులు ఆర్ ఖాజ, నాయకులు దొడ్డి చాంద్ బాష చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ బ్రిటిష్ వారు మన దేశానికి వ్యాపారం చేసుకుంటామని వచ్చి ముస్లిం నవాబుల చేతిలో ఉన్నటువంటి మన దేశాన్ని నవాబులపై దాడి చేసి దేశాన్ని లాక్కున్నారు. ఆ కాలంలో చాలామంది మేధావులు పండితులు రచయితలు ఎంతో మంది బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి పోరాటం చేశారు. అందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుండి స్వాతంత్రం వచ్చేదాకా ఎంతో మంది దళిత, మైనారిటీ, బిసి బడుగు బలహీన వర్గాల వారు కులమతాలకు అతీతంగా పోరాటం చేసి ప్రాణాలర్పించారన్నారు.అలాంటివారు ఎంతో మంది చరిత్రకు దూరంగా ఉన్నారని అందులో భాగంగా ఫజలుల్లా ఖాన్ మరియు షేక్ మదీనా లాంటి వారి ఎంతోమంది చరిత్రలను బయటకు తీసి ప్రపంచానికి తెలియజేయడానికి ఎంతో మంది రచయితలు, కవులు ఉండడం మన భారతదేశం చేసుకున్నటువంటి అదృష్టమన్నారు. ఎందుకంటే చరిత్రకారులు వారి మరణాలకే ముగింపు కాకుండా వారి త్యాగాలను కూడా వెలికి తీసి ప్రపంచానికి తెలియజేసే వారు ఉండడం మన అదృష్టం అన్నారు.రచయితలు, కవులు మరి కొంత మంది చరిత్రను ప్రజలకు తెలియజేయడానికి కృషి చేస్తే బాగుంటుందనివారన్నారు. చినిగిపోయిన చొక్కా వేసుకున్న పర్వాలేదు కానీ ఒక మంచి పుస్తకం కొని చదువుకో దానివల్ల చరిత్ర తెలుస్తుంది జ్ఞానము పెరుగుతుంది అన్నారు .ఇలాంటి పుస్తకం రాసి ప్రజలకు అంకితం చేసిన రచయిత చరిత్రకారులు సయ్యద్ నాసిర్ అహ్మద్ కి సభ అభినందనలు తెలిపింది .ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.







# తుగ్గలి నూతన ఎస్సైగా పి. నరేష్ బాధ్యతలు స్వీకరణ...

తుగ్గలి, డిసెంబర్ 17( ၊

గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తుగ్గలి సబ్ ఇన్స్పెక్టర్ పి. నరేష్ హెచ్చరించారు.తుగ్గలి ఎస్సై గా పి. నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బాల నరసింహులు కర్నూలుకు బదిలీపై వెళ్ళారు.

# తూనికలు కొలతల్లో తేడాలు లేకుండా చూసుకోవాలి.

**గడువు ముగిసిన వస్తువులు విక్రయించవద్దు.తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసులు**

పత్తికొండ, డిసెంబర్ 17 వ తేదీ ( ) వ్యాపారులు వినియోగదారులకు తూనికలు కొలతలు ఎలాంటి తేడా లేకుండా లావాదేవీలు నిర్వహించాలని, తునికల్లో తేడా వస్తే చట్టపరంగా చర్యలు తప్పవని తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఆయన పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల సైతం కొన్న వస్తువుల తూకాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే కొన్న వస్తువులు వాటి తయారీ తేదీ, మరియు దాని ముగింపు గడువులను తప్పకుండా పరిశీలించి తీసుకోవాలన్నారు. పత్తికొండ, ఆస్పరి, ఆదోనిలో బేకరీలు, హార్డ్వేర్ షాపులు, కిరాణం షాపులను తనిఖీలు నిర్వహించారు. పత్తికొండలో 1, ఆస్పరి 1, ఆదోనిలో 3 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి షాపు యజమాని తప్పకుండా తమ తూకం యంత్రాలను



సంవత్సరానికి ఒకసారి సీలు వేయించుకోవాలని, వివిధ రకాల వస్తువులమ్మే వారు తప్పకుండా చిరునామాలు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తూనికలు కొలతలు శాఖ సిబ్బంది లతీఫ్, శ్రీను, వినియోగదారుల ఫోరం డివిజన్ అధ్యక్షుడు సూరజ్ నబి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ యూనివర్సిటీ జాతీయ సదస్సుకు ప్రకాశం

# ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరిశోధన పత్రానికి ఆమోదం

కందుకూరు,
కృత్రిమ మేధస్సు రంగంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు %-% గణితశాస్త్రం మరియు ఇంజనీరింగ్ అనువర్తనాలు కు ఈ కళాశాల విద్యార్థులు సమర్పించిన పరిశోధన పత్రం ఆమోదం పొందింది.ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కృత్రిమ మేధస్సు విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థినులు దీక్షిత గోంట్లా మరియు ఆకాంక్ష లక్ష్మి కలిసి రూపొందించిన
మార్కోవ్ నిర్ణయ ప్రక్రియలో రీన్ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ కోసం యాక్టర్%-%క్రిటిక్ ఆల్గోరిథమ్‌పై సమగ్ర అధ్యయనం అనే పరిశోధన పత్రం నిపుణుల సమీక్ష అనంతరం జాతీయ సదస్సుకు ఎంపికైంది.ఈ పరిశోధనకు కళాశాల పరిశోధన మరియు అభివృద్ధి విభాగ డీన్ డాక్టర్ ఎం. లక్ష్మణరావు మార్గనిర్దేశం అందించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ
ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా పరిశోధన, ఆవిష్కరణల వైపు దారితీసే వాతావరణం ఉంది. పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలకు సంస్థ పూర్తి మద్దతు అందిస్తోంది. జాతీయ స్థాయి సదస్సులో విద్యార్థుల పరిశోధన పత్రం ఆమోదం పొందడం మా కళాశాల పరిశోధనా సంస్కృతికి నిదర్శనం అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు సరైన మార్గనిర్దేశం, వేదిక కల్పించడం మా లక్ష్యం. ఈ విజయం అధ్యాపక వర్గం మరియు విద్యార్థుల సమిష్టి కృషికి నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని



జాతీయ, అంతర్జాతీయ స్థాయి పరిశోధన విజయాలు సాధిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక వర్గం మరియు విద్యార్థులు పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన డాక్టర్ ఎం. లక్ష్మణరావుకి అలాగే పరిశోధన పత్రం ఆమోదం పొందిన దీక్షిత గోంట్లా, ఆకాంక్ష లక్ష్మిలను హృదయపూర్వకంగా అభినందించారు

# కంభం నూతన ఎస్ఐగా శివకృష్ణ రెడ్డి




కంభం, డిసెంబర్ 17 కంభం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా శివకృష్ణ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు ఐటి కోర్ నుంచి కంభం ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కంభంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బి నరసింహారావు ఒంగోలు విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కంభం నూతన ఎస్ఐ శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయసేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే ప్రజలు కూడా పోలీస్ లకు సహకరించాలని ఆయన కోరారు.

# కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు






కందుకూరు,
కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఇటీవల కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన డెంటల్ డాక్టర్ డా. మహేష్ రెడ్డికి, అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యం కి సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి మాట్లాడుతూ డా. మహేష్ రెడ్డి కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసిన కాలంలో రోగులకు అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించారని ప్రశంసించారు. అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యం పరిపాలనా వ్యవహారాల్లో చూపిన కృషి, సమర్థత అభినందనీయమని తెలిపారు.క్రిస్మస్ సందేశాన్ని తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సేవా భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం అతిథులకు శాలువాలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు వెంకట్ రెడ్డి, కళ్యాణ్, ధర్మతేజ ప్రసాద్, శ్రీకాంత్, రమాప్రియ, చందనా, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

# మహనీయుల చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలి

## ప్రతిరోజు పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే మంచిది-ఉపాధ్యాయులు కూడా అందుకు ప్రోత్సహించాలి

## పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కంచుకూరు,
స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు సహకరించిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా జీవిత విశేషాలను ప్రముఖ చరిత్రకారుడు షేక్ నశీర్ అహ్మద్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ముస్లిం డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కందుకూరులోని టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది వీరులు తమ ప్రాణాలు అర్పించారని, అలాంటి వ్యక్తులలో



అల్లూరి సీతారామరాజు ముఖ్యుడని అన్నారు. బ్రిటిష్ వారికి సవాల్ విసురుతూ, వారికి వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి పోరాటాలు చేశారన్నారు. సీతారామరాజుకు ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనాలు అండదండలు అందించిన విధానాన్ని పుస్తక రచయిత చక్కగా వివరించారని ప్రశంసించారు. చరిత్రలో మరుగునపడిన అంశాలన్నీ ఇలాంటి రచయితల వల్లే ప్రజలు తెలుసుకోగలుగుతున్నారని అన్నారు. విద్యార్థులందరూ ఇలాంటి



మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రతిరోజు పుస్తకాలను చదవటానికి కొంత సమయం కేటాయించాలని, గురువులు కూడా అందుకు చొరవ తీసుకోవాలని కోరారు. పుస్తకాలు చదవడం వల్ల పరిజ్ఞానం పెరగటంతో పాటు భాష పై పట్టు పెరుగుతుందన్నారు. జీవితాలు సక్రమ మార్గంలో నడవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ



కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, ముఖ్య వ్యాఖ్యాత కట్టా సుబ్బారావు మరియు అధ్యాపక అధ్యాపకేతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ మువ్వా కొండయ్యను కలిసిన నూతన వధూవరులు

## -ఆంధ్ర అబ్బాయి అమెరికా అమ్మాయి



కందుకూరు,
ఆంధ్ర అబ్బాయి ,అమెరికా అమ్మాయి వివాహం చేసుకొని ఒకటి అయ్యారు వారి బంధువులను చూడడానికి కందుకూరు వచ్చారు .కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం మండలం అత్తింటి వారిపాలెం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటకృష్ణారావు మువ్వా శాంతి రోహిణి పెద్ద కుమారుడు కంచర్ల కౌశిక్ అమెరికాకు చెందిన బాట్కిన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు .అమెరికాలో నివాసం ఉండే వెంకట కృష్ణారావు శాంతి రోహిణిల పెద్ద కుమారుడు కౌశిక్ అమెరికాలో ఎయిర్ ఫోర్స్ కెప్టెన్ . బ్యాట్కిన్స్ కూడా ఎయిర్ కోర్సులో కెప్టెన్. వీరిద్దరూ ఉద్యోగం చేసే చోట ప్రేమించుకున్నారు. పెద్దలకు వారి ప్రేమ విషయం చెప్పి ఒప్పించి వివాహం చేసుకున్నారు. కృష్ణారావు శాంతి రోహిణలు అమెరికా సిటిజనులుగా కొనసాగుతున్నారు. అమెరికా అమ్మాయిని వివాహం చేసుకున్న కంచర్ల కౌశిక్ కందుకూరులో ఉన్న వారి తాత అయిన ప్రముఖ హెూమియో వైద్యులు సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ మువ్వా కొండయ్య దగ్గర బాల్యంలో ఉన్నాడు .ఆ తర్వాత తల్లిదండ్రులు నివాసం ఉంటున్న అమెరికాలోని చికాగో వెళ్లి అక్కడే ఉంటున్నాడు .అమెరికా దేశంలో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగం చేస్తూ కౌశిక్ అమెరికా అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు .వారి బంధువులను కుటుంబ సభ్యులను చూడడానికి కౌశిక్ దంపతులు రెండు రోజుల క్రితం కందుకూరు వచ్చారు. కందుకూరు కు చెందిన ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ మువ్వా రవీంద్ర కుమార్ కి స్వయాన మేనల్లుడు .కందుకూరు లోనిడాక్టర్ మువ్వా కొండయ్య ఇంటికి వచ్చిన అమెరికా అమ్మాయి ఆంధ్ర అబ్బాయిని పలకరించిన విలేకరులకు మహానందంతో వారి వివరాలను పంచుకోవడం విశేషం కౌశిక్ సతీమణి కూడా కందుకూరు విషయాలను ఆసక్తిగా తన భాషలో భర్తచెపుతుంటే వింటూ సమాధానం చెప్పటం కనిపించింది తన తండ్రి స్వగ్రామమైన అత్తింటి వారి పాలెం కికూడా వెళ్లి అక్కడివారిని పలకరించి రావడం జరిగింది.

# బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా హౌస్ మెరిట్ అవార్డ్ ప్రోగ్రామ్

కందుకూరు,
కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు ఉన్న బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ పాఠశాలలో హౌస్ మెరిట్ అవార్డ్ ప్రోగ్రామ్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను నాలుగు హౌస్‌లుగా (%=వస, దీశ్రీబవ, +తీవవఅ,ˉవశ్రీశ్రీశీష%) విభజించి పోటీలను నిర్వహించారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు నైపుణ్యాన్ని పెంపొందించడానికి 'కరిక్యులం సిస్టమ్' అమలులో భాగంగా ప్రతి నెల ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ ?ఉన్నం భాస్కర్ రావు మాట్లాడుతూ..విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగడం వల్ల ఇంగ్లీష్ భాషపై పట్టు వస్తుందని,తద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని



తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మల్టీనేషనల్ కంపెనీలు ఇంగ్లీష్‌ను ప్రధాన భాషగా గుర్తిస్తున్నాయని పేర్కొన్నారు.డైరెక్టర్ ?జి.బాలభాస్కర రావు మాట్లాడుతూ
గ్లోబలైజేషన్ యుగంలో ఇంగ్లీష్ కేవలం ఒక సబ్జెక్టు మాత్రమే కాదని,అది ప్రపంచాన్ని కలిపే ఒక శక్తివంతమైన వారధి అని అభివర్ణించారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్



వంటి ఆధునిక రంగాలలో జ్ఞానాన్ని పొందడానికి ఇంగ్లీష్ తప్పనిసరి అని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగు ఈవోఏల ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి..

## సీఐటీయూ కార్యదర్శి రాయళ్ళ డిమాండ్..

వెలిగండ్ల, బుధవారం వెలుగు కార్యాలయము ఆవరణలో జరిగిన సమావేశంలో పాల్గొని రాయళ్ల మాలకొండయ్య మాట్లాడుతూ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్న వెలుగు (ఈవో ఏల) జీవన ప్రమాణాలు మెరుగు పడలేదని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్కీం వర్కర్లను కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు,అలాగే విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని , విద్యుత్తుసవరణ చట్టాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే ఆ డిమాండ్ ఇంతవరకువరకు నెరవేర్చలేదని, ఐదు నెలల నుంచి పెండింగ్ వేతనాలు ఆగిపోయాయని , కుటుంబ పోషణకి అప్పులు కూడా పుట్టక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చుతూ కార్మిక ,ఉద్యోగ వర్గాలను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వారి నిజవేతనం మెరుగు పడలేదని , కనీస వేతనం 26 వేలకు పెంచాలని ,హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, 5జి మొబైల్ అండ్ సిమ్ కార్డులు ఇచ్చి రీఛార్జ్ చేయించాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తింపజేయాలని, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని, ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని, అర్హులైన వారికి సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, రెండు సంవత్సరాల స్త్రీ నిధి ఇన్సెంటివ్ ఇవ్వాలని వారన్నారు. అనంతరం అఖిలభారత సిఐటియు 18 వ మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4 దాకా ఐదు రోజులపాటు జరుగుతున్న సందర్భంగా నాలుగవ తారీకు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ చలో విశాఖ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చేశారుఅధ్యక్ష,కార్యదర్శి ఏ అలేఖ్య రమణ, కాకర్ల నాగేశ్వరి, రాయల మాధవి, కోలా సునీత, మాచర్ల వెంకట నాగలక్ష్మి, ఎం పద్మ, లక్ష్మీదేవి, బి శాంతి, రిజ్వాన, శిరీష ,అనూష ,వరలక్ష్మి ,యెప్సిబా, హేమీమా, హషా న్ బీ,మహాలక్ష్మి, ప్రీతి ,సుమలత ,భాగ్యలక్ష్మి ,జయమ్మ ,ఝాన్సీ రాణి ,శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

